aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610
VINTAARA INSTITUTE OF TECHNOLOGY
Build Your Dream Career
ADMISSION OPEN
HYDERABAD & VIJAYAWADA & VISAKHAPATNAM & GUNTUR

నమస్తే
మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
తెలుగు దినపత్రిక
శుక్రవారం 4-09-2026 సంపుటి : 01 సంచిక : 164 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com



ఎస్ఐఆర్'తో దేశవ్యాప్తంగా
13.37 కోట్ల ఓట్ల తొలగింపు!

- మూడు దశల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- మహారాష్ట్రలో అత్యధికంగా 2.07 కోట్ల ఓట్లు తొలగింపు
- కర్ణాటకలో 1.08 కోట్ల ఓట్లకు కోత
- ఢిల్లీలో అత్యధికంగా 32.8 శాతం ఓట్ల తొలగింపు
- ఏపీలో 44.90 లక్షల ఓట్లు తొలగింపు
- ఇది తుది జాబితా కాదు.. డ్రాఫ్ట్ మాత్రమే
- పత్రాల పరిశీలన అనంతరం అర్హుల పేర్లు పునరుద్ధరించే అవకాశం
- పేరు గల్లంతైతే ఫామ్--6తో దరఖాస్తు
- అభ్యంతరాలకు ఫామ్--7.. వివరాల సవరణకు ఫామ్--8

03

తాజా డేటా వెల్లడి.. తెలంగాణలో 73.39 లక్షల ఓట్లకు కోత

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల సమగ్ర సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీగా ఓట్లు తొలగించినట్లు తాజా డేటా వెల్లడించింది. ఇప్పటివరకు మూడు దశల్లో జరిగిన ప్రక్రియలో దేశవ్యాప్తంగా 13.37 కోట్ల ఓట్లు, అంటే మొత్తం ఓట్లలో 14.1 శాతం జాబితాల నుంచి తొలగించారు. ఇందులో మహారాష్ట్రలో అత్యధికంగా 2.07 కోట్లు, కర్ణాటకలో 1.08 కోట్లు, తెలంగాణలో 73.39 లక్షల ఓట్లు తొలగించినట్లు సమాచారం. ఓట్ల శాతం పరంగా ఢిల్లీలో అత్యధికంగా 32.8 శాతం కోత పడగా, ఏపీలో 44.90 లక్షల ఓట్లు తొలగించారు.అయితే ఇవి తుది ఓటర్ల జాబితాలు కావని, డ్రాఫ్ట్ జాబితాలు మాత్రమేనని ఈసీఐ స్పష్టం చేసింది. పత్రాల పరిశీలన అనంతరం అర్హులైన వారి పేర్లను తిరిగి జాబితాలో చేర్చే అవకాశం ఉంది. ఓటర్ల జాబితాలో పేరు గల్లంతైతే ఫామ్--6, అభ్యంతరాలు లేదా పేరు చేర్పు, తొలగింపుపై దరఖాస్తుకు ఫామ్--7, వివరాల సవరణకు ఫామ్--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటర్లు తమ పేరు ఉందో లేదో ఈసీఐ ఓటర్ సేవల పోర్టల్ లేదా హాటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో పరిశీలించుకోవచ్చు.



నన్ను తొలగించడం
కుట్రే..

- రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- నన్ను తొలగించకపోతే తప్పుకుంటానన్నారు
- బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు
- కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటా.. నేను పార్టీ మారను
- నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని
- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు
- బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా
- నిర్ణయంపై రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి
- బర్తరఫ్ పై మీడియా సమావేశంలో కొండా సురేఖ
- అధిష్టానానికి పంపిన లేఖ కొండా సురేఖ రిలీజ్

హైదరాబాద్, , సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా

-మిగతా 3 లో

కొండా సురేఖ బర్తరఫ్

మంత్రివర్గం నుంచి ఉద్వాసన

- రాజీనామాకు నిరాకరించిన సురేఖ
- బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
- గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
- సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
- చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు





తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత సంక్షోభానికి అధిష్టానం గట్టి ఫుల్‌స్టాప్ పెట్టింది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డిపై ఒకేసారి వేటు వేస్తూ హైకమాండ్ కఠిన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల వరుస సమావేశాల అనంతరం ఈ నిర్ణయం ఖరారైనట్లు సమాచారం. అదే సమయంలో సామాజిక సమీకరణాల దృష్ట్యా ఖాళీ అయిన మంత్రి పదవి, ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ పోస్టుల భర్తీపై కూడా హై కమాండ్ కసరత్తు ప్రారంభించడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరలేచింది.

03

నేడే నింగిలోకి 'నాటీ బాయ్'!

- జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు ప్రయోగం
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్న ఇస్రో
- ప్రయోగానికి ప్రారంభమైన కౌంట్‌డౌన్
- వరుస వైఫల్యాలతో 'నాటీ బాయ్'గా జీఎస్ఎల్‌వీకి పేరు
- తొలి 18 ప్రయోగాల్లో ఆరు విఫలమైన వైనం
- 36 వేల కిలోమీటర్ల ఎత్తులో జియోసింక్రోనస్ కక్ష్యలోకి ఉపగ్రహం
- భారత ఉపఖండ చిత్రాలను తరచూ అందించనున్న ఈవోఎస్-05
- సరిహద్దులు, వ్యూహాత్మక ప్రాంతాల నిఘాలో కీలకంగా మారనున్న ఉపగ్రహం



03

నేపాల్‌లో మృత్యుఘోష.

1,252 మంది మృతి

- 4,800 మంది గల్లంతు.. సహాయక చర్యల్లో భారత బృందాలు
- ఎనిమిది జిల్లాల్లో ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్
- ఇప్పటివరకు 163 మంది భారతీయుల రక్షణ
- 275 మందికిపైగా భారతీయుల ఆచూకీ కోసం గాలింపు
- 19 మంది ఫోరెన్సిక్ నిపుణులతో భారత ప్రత్యేక బృందం
- సారంగంలో 100 మీటర్ల వరకు చేరుకున్న భారత సాంకేతిక బృందం
- బాధిత ప్రాంతాలకు కార్గో డ్రోన్లతో సాయం అందించే యోచన
- హెలికాప్టర్లతో సహాయక సామగ్రి తరలింపు
- పర్వత ప్రాంతాల్లో పోర్టర్ల సేవలు వినియోగించనున్న ఐరాస



ఖాట్మండు: , సెప్టెంబర్ 3 (మహాప్రభ)
నేపాల్‌లో వరద మృతుల సంఖ్య 1,252కు చేరుకుంది. గురువారానికి కనిపించకుండాపోయినవారి సంఖ్య 4,800గా ఉందని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఎంఏ) వెల్లడించింది. దాదాపు 21 వేల 314 మంది భద్రతా సిబ్బంది, సహాయక సిబ్బంది వరదల్లో దెబ్బ తిన్న ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఇప్పటివరకు 163 మంది భారతీయులను కాపాడినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. -మిగతా 3 లో



తెలంగాణ, ఏపీలో వానలు...

- అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక
- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి
- 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలో సెప్టెంబర్ 5 వరకు వర్షాలు కురిసే అవకాశం
- బంగాళాఖాతంలోకి మత్స్యకారులు వెళ్లవద్దని హెచ్చరిక

హైదరాబాద్, , సెప్టెంబర్ 3 (మహాప్రభ)
తెలుగు రాష్ట్రాల్లో రానున్న కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, తెలంగాణలోని హైదరాబాద్, జగిత్యాల, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు,

-మిగతా3 లో

కాంగ్రెస్‌కు డెడ్‌లైన

వినాయక చవితికల్లా సాగర్ నీళ్లు ఇవ్వాలి

- లేకుంటే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తాం
- రైతు ఉద్యమంతో ప్రభుత్వాన్ని గద్దె దించుతాం
- మంత్రులు సాగర్ డ్యామ్‌లో దూకితే తెలుస్తుంది.. నీళ్లున్నాయో లేవో!
- కృష్ణా నీటిని ఆంధ్రాకు తరలించుకు పోతుంటే ప్రశ్నించలేని రాష్ట్ర మంత్రులు
- మిర్యాలగూడ రైతు మహాధర్నాలో నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో,, సెప్టెంబర్ 3 (మహాప్రభ)
నాగార్జున సాగర్ నీటి విడుదలపై సెప్టెంబర్ 14 లోగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. ఆ లోపు ప్రకటన చేయకపోతే సెప్టెంబర్ 14 నుండి కోదాడ నుండి హాలియా వరకు పాదయాత్ర నిర్వహిస్తానని ఆయన హెచ్చరించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు

-మిగతా 3లో





రష్యా ఆయిల్
కొంటాం

- ఉక్రెయిన్‌కు తేల్చి చెప్పిన భారత్
- 140 కోట్ల ప్రజల అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ఉంది
- రష్యా--ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు సహకరిస్తాం
- చర్చలు, దౌత్యంతోనే సమస్యకు పరిష్కారమన్న జైశంకర్
- కీవ్‌లో ఉక్రెయిన్‌కు భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ
రష్యా నుంచి ఆయిల్ కొంటామని ఉక్రెయిన్‌కు భారత్ తేల్చి చెప్పేసింది. తమ పౌరుల అవసరాలు తీర్చాల్సిన బాధ్యత తమపై ఉన్నదని, తమ దేశంలోని 140 కోట్ల ప్రజల అవసరాలను తీర్చడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేసింది. ప్రస్తుతం మధ్య ఆసియాలో నెలకొన్న పరిస్థితుల్లో చమురు సేకరణ సవాలుగా మారిందని, ఈ పరిస్థితులను ఉక్రెయిన్ గ్రహించాలని తెలిపింది. ఉక్రెయిన్‌లో.. ఆ దేశ మీడియాకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఇచ్చిన సమాధానమిది.

-మిగతా 3 లో

కె.టి.ఆర్ ను శాలువాతో సత్కరించిన రమేష్ నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
ఉమ్మడి నల్గొండ జిల్లాలోనీ మిర్యాలగూడ లో జరిగే సభకు వెళుతూ మార్గం మధ్యలో నల్గొండ వేడుక కన్వెన్షన్ లో జిల్లా మీడియా చిట్ చాట్ కార్యక్రమనికి ఆగిన "కెటిఆర్ ను శాలువాతో స త్కరించారు వారితో పాటు జిల్లా మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శాలువాతో సత్కరించారు బి.ఆర్.ఎస్. పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ సత్కరించారు ఆయన వెంట బిఆర్,ఎస్. పార్టీ అజ్మాపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ, పెద్ద తండా మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్ నాయక్,యువ నాయకులు కోటేష్,

బాలకృష్ణుల సందడితో తపోవన్‌లో భక్తి పరిమళం

-చిన్నారి కృష్ణులు, రాధల వేషధారణతో కనువిందు
- ఉట్టి కొట్టే వేడుకతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం



దేవరకద్ర: సెప్టెంబర్ 3 మహాప్రభ
దేవరకద్రలోని తపోవన్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు శ్రీకృష్ణుని బాల్యలీలలను తలపించేలా చిన్నారులు కృష్ణులు, రాధలు, గోపికల వేషధారణలో ముస్తాబై పాఠశాల ప్రాంగణాన్ని భక్తి పరిమళంతో నింపారు. చిన్నారి కృష్ణుల ముద్దు ముద్దు అలంకరణలు, రాధల అందమైన వేషధారణలు, గోపికల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "గోవిందా.. గోపాలా.." అంటూ కృష్ణనామ స్మరణతో చిన్నారుల సందడి పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. ప్రత్యేకంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఉట్టి కొట్టేందుకు చిన్నారులు ఉత్సాహంగా పోటీపడుతూ చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శ్రీకృష్ణుని బాల్యలీలలు, ధర్మబోధలు, ప్రేమతత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్ముటి నిరంజన్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు చంద్రయ్య, నాగేశం, నర్సింహులు, రవి, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, హేమలత, సరిత, జయంతి, స్వర్ణలత, మంజుల, నాగలక్ష్మి, విజయ శ్రీ, లిఖిత, అశ్విని, అభినయ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హరినామ సంకీర్తనతో మార్మోగిన మన్నెంకొండ

--హనుమద్దాసుల జయంతి వేళ శ్రీ లక్ష్మీ
--వెంకటేశ్వర స్వామి సన్నిధిలో 24 గంటల అఖండ భజన



మన్నెంకొండ: సెప్టెంబర్ 3 మహాప్రభ
మహబూబ్‌నగర్ జిల్లా మన్నెంకొండలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తి సంకీర్తనలతో పులకించింది. శ్రీకృష్ణాష్టమి, హనుమద్దాసుల వారి జయంతిని పురస్కరించుకుని స్వామివారి ఆలయంలోని హనుమద్దాసు మండపంలో 24 గంటల పాటు నిర్వహించే అఖండ భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. హరినామ స్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భజన మండలి సభ్యుల భక్తిగీతాలు, నామసంకీర్తనలు స్వామివారి సన్నిధిలో మార్మోగుతుండగా, భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. కోటకదిర, ఓబులాయిపల్లి గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు ఈ అఖండ భజనలో పాల్గొని భక్తి గానంతో స్వామివారిని సేవిస్తున్నారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం, హనుమద్దాసుల వారి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ అఖండ భజన భక్తులకు నామస్మరణ, భక్తి, ఆధ్యాత్మిక చింతనకు వేదికగా నిలిచింది. "హరినామమే కలియుగానికి మహామంత్రం" అనే భావనను చాటుతూ నిరంతరంగా సాగుతున్న ఈ భజనతో మన్నెంకొండ పుణ్యక్షేత్రం భక్తి వైభవాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, అలహరి రామకృష్ణ, ఈవో శ్రీనివాస రాజు పాల్గొని భజన కార్యక్రమాన్ని వీక్షించారు. భజన మండలి సభ్యులను అభినందిస్తూ, స్వామివారి సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. 24 గంటల పాటు నిరంతరంగా కొనసాగే ఈ అఖండ భజనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నామస్మరణలో తరించాలని నిర్వాహకులు కోరారు. హరినామంతో హృదయాలు పులకించగా... భజనతో మన్నెంకొండ మార్మోగగా... శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధి భక్తి వైభవంతో వెలిగిపోయింది.

రోడ్డు భద్రతకు 40 బారికేడ్లు అందజేత





-వెళ్ళంకి శంకర్‌రావు ఆర్థిక సహకారంతో పోలీస్ శాఖకు బారికేడ్లు , శంకర్ రావు ను అభినందించిన ఎమ్మెల్యే
-రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 3 (మహా ప్రభ)
రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు వాహనదారులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెళ్ళంకి ఫుడ్స్ అధినేత వెళ్ళంకి శంకర్‌రావు తన ఆర్థిక సహకారంతో దేవరకొండ పోలీస్ శాఖకు 40 రోడ్డు భద్రత బారికేడ్లను తయారు చేయించి అందజేశారు. చింతపల్లి మండలం తీదేడు గేటు వద్ద ఉన్న వెళ్ళంకి ఫుడ్స్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బారికేడ్లను పోలీస్ శాఖకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిదేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బారికేడ్లను పరిశీలించి, ప్రజల భద్రత కోసం తన వంతు సహకారం అందించిన దాత వెళ్ళంకి శంకర్‌రావును అభినందించారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఎంతో ఉపయోగకరం
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. హైదరాబాద్--నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై రాకపోకలు అధికంగా ఉంటాయని, ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈ బారికేడ్లను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరచవచ్చని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఇటువంటి సామాజిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రోడ్డు భద్రత విషయంలో ప్రజలు, వాహనదారులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అతివేగానికి దూరంగా ఉండటం, రాత్రివేళల్లో జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.
సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా సహకారం దాత వెళ్ళంకి శంకర్‌రావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని చెప్పారు.
ఒక సీసీ కెమెరా ద్వారా అనేక ప్రాంతాల్లో నిఘా కొనసాగించవచ్చని, నేరాల నియంత్రణతో పాటు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.
ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రహదారులపై బారికేడ్ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ నియంత్రణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చి 40 బారికేడ్లను అందించిన వెళ్ళంకి శంకర్‌రావు సేవాభావాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్‌తో పాటు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ, కొండమల్లేపల్లి సీఐ, దేవరకొండ సీఐ, కొండమల్లేపల్లి ఎస్ఐ, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, తీదేడు మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, వి.పి. ఓ విజయ్ ,కార్యదర్శి లు :కిరణ్ కుమార్, చంద్రశేఖర్, కసారపు శ్రీను, గునమోని కొండల్, నర్సింహారెడ్డి, నవీన్, రామావత్ హనుమ నాయక్,భగ్గు, శివర్ల శంకర్ యాదవ్, గునమోని శ్రీనివాస్, కలగొని రాజశేఖర్, కొరివి యాదగిరి, మర్రు మీనా రావు, పల్లెటి నర్సింహ, సందే లక్ష్మయ్య, రాశిక వెంకటేష్, గునమోని అంజయ్య, తిరుపతి, బసు, శ్రీను, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణ జన్మోత్సవ భక్తిమయ వేడుకలు



గాంధారి, సెప్టెంబర్ 3 (మహాప్రభ)
గాంధారి మండల కేంద్రంలోని శ్రీకృష్ణ దేవాలయంలో నేడు శ్రీకృష్ణ జన్మోత్సవం సందర్భంగా వివిధ ధార్మిక మరియు భక్తిమయ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. భక్తుల సహకారంతో ఈ వేడుకను భక్తిమయ వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు గోపాలకాల, దహీహండి కార్యక్రమం జరగనుంది. సాయంత్రం 9 గంటలకు శ్రీకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. రాత్రి 11 గంటలకు శ్రీకృష్ణ భగవానుడి శ్రీమూర్తికి అభిషేకం నిర్వహించనున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు శ్రీకృష్ణ జన్మోత్సవం, మహా హారతి, మహా ప్రసాదం కార్యక్రమాలు జరగనున్నాయి. అనంతరం తెల్లవారుజాము వరకు భజన, జాగరణ కార్యక్రమం కొనసాగనుంది. ఈ పవిత్ర శ్రీకృష్ణ జన్మోత్సవ వేడుకకు భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న బి.ఆర్.ఎస్. దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్



దేవరకొండ సెప్టెంబర్ 3(మహాప్రభ)
దేవరకొండ పట్టణం ముత్యాలమ్మ బజార్ లో కొలువైన శ్రీ పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆలయన్నీ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్ ఎస్. దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదాలతో సుఖ సంతోషాలు కలిగి జీవించాలని కోరుకొన్నారు అనంతరం భక్తులు వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నేతల్ల వెంకటేష్ ,యాదయ్య శివ, వెంకటేష్,సైలేసర్, రాము, తదితరులు పాల్గొన్నారు

నేడు శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

-కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు



గాంధారి: సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మండలం చద్మల్ తాండాలో శుక్రవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ ఉందని, మహోత్సవానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలని చద్మల్ తాండా వాసులు కోరారు. సందర్భంగా తాండా హిందువులు, యువత యువకులు మాట్లాడుతూ.. నేడు శుక్రవారం ఉదయం 10:00 గంటలకు చద్మల్ తాండాలో విగ్రహ దాత ఆవిష్కరణ పైడి ఎల్లారెడ్డి (ప్రముఖ శాస్త్రవేత్త) పాల్గొంటున్నారని, కావున మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న ఎమ్మెల్యే



దేవరకొండ సెప్టెంబర్ 3 (మహాప్రభ) దేవరకొండ పట్టణం 1వ వార్డు ముత్యాలమ్మ బజారులో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అమ్మవారిని ప్రార్థించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలు, జాతరల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే బాలు నాయక్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఉన్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ నేతల శ్రీను, యాదవ సంఘం నేతల వెంకటేష్, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, చందంపేట మాజీ సర్పంచ్ గోసుల అనంతగిరి, వార్డు సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రామగిరి మండలం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన తులసి రామ్ గౌడ్

రామగిరి,సెప్టెంబర్ 03 మహాప్రభ
స్వర్గీయ శ్రీపాద రావు ప్రియ శిష్యుడు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు,మరియు శీను బాబు ల నమ్మిన బంటు కాంగ్రెస్ పార్టీ విధేయుడు సీనియర్ నాయకుడు మాజీ ఉమ్మడి కమాన్పూర్ మండలం ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకానికి



సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు మరియు రామగుండం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కన్ సింగ్ కు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన(ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడే నింగిలోకి 'నాటీ బాయ్'!

-జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
-శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు ప్రయోగం
-ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్న ఇస్రో
-ప్రయోగానికి ప్రారంభమైన కౌంట్‌డౌన్
-వరుస వైఫల్యాలతో 'నాటీ బాయ్'గా జీఎస్ఎల్వీకి పేరు
-తొలి 18 ప్రయోగాల్లో ఆరు విఫలమైన వైనం
-36 వేల కిలోమీటర్ల ఎత్తులో జియోసింక్రోనస్ కక్ష్యలోకి ఉపగ్రహం
-భారత ఉపఖండ చిత్రాలను తరచూ అందించనున్న ఈవోఎస్-05
-సరిహద్దులు, వ్యూహాత్మక ప్రాంతాల నిఘాలో కీలకంగా మారనున్న ఉపగ్రహం



బెంగళూరు:
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) శ్రీహరికోట నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 మిషన్ ద్వారా అత్యాధునిక భూపరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-05ను ప్రయోగించేందుకు సిద్ధమైంది. శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు ప్రయోగం చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన కౌంట్‌డౌన్ మొదలైంది. తొలి సంవత్సరాల్లో వరుస అనూహ్య ప్రదర్శనల కారణంగా ఈ రాకెట్ ఇస్రోలో 'నాటీ బాయ్' అనే మారుపేరును సంపాదించుకున్నది.ఈ రాకెట్ అభివృద్ధి పదేపదే ఎదురుదెబ్బలతో సాగింది. దాని మొదటి 18 ప్రయోగాల్లో ఆరు లక్ష్యాన్ని సాధించడంలో విఫలమయ్యాయి. తాజాగా మరోసారి ప్రయోగం చేపట్టనున్నారు. భూమికి సుమారు 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న జియోసింక్రోనస్ కక్ష్య నుంచి ఈవోఎస్-05 ఉపగ్రహం పనిచేస్తుంది. అందువల్ల ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షించే అవకాశం లభిస్తుంది. తక్కువ కక్ష్యల్లో ఉండే ఉపగ్రహాలు ఒక ప్రాంతం మీదుగా ఎప్పటికప్పుడు దాటిపోతుంటాయి. కానీ జియోసింక్రోనస్ ఉపగ్రహం ఒకే ప్రాంతంపై సుదీర్ఘకాలం పాటు దృష్టి పెట్టగలదు. జీశాట్-1ఏగా కూడా పిలిచే ఈవోఎస్-05 భారత ఉపఖండానికి సంబంధించిన చిత్రాలను తరచూ అందించేలా రూపొందించబడింది. ముఖ్యంగా భారత్ తన సరిహద్దులు, వ్యూహాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచడానికి ఇది ఎంతో కీలకం కానున్నది.

ఎస్ఐఆర్'తో దేశవ్యాప్తంగా 13.37 కోట్ల ఓట్ల తొలగింపు!

o మూడు దశల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
o మహారాష్ట్రలో అత్యధికంగా 2.07 కోట్ల ఓట్లు తొలగింపు
o కర్ణాటకలో 1.08 కోట్ల ఓట్లకు కోత
o ఢిల్లీలో అత్యధికంగా 32.8 శాతం ఓట్ల తొలగింపు
o ఏపీలో 44.90 లక్షల ఓట్లు తొలగింపు
o ఇది తుది జాబితా కాదు.. డ్రాఫ్ట్ మాత్రమే
o పత్రాల పరిశీలన అనంతరం అర్హుల పేర్లు పునరుద్ధరించే అవకాశం
o పేరు గల్లంతైతే ఫామ్--6తో దరఖాస్తు
o అభ్యంతరాలకు ఫామ్--7.. వివరాల సవరణకు ఫామ్--8



: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన 'సర్' ద్వారా దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు, గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 'సర్' అంశానికి సంబంధించి ఇప్పటివరకు వెల్లడైన డాటా ప్రకారం.. దేశవ్యాప్తంగా 13.37 కోట్ల ఓట్లను ఈసీఐ తొలగించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అన్నిచోట్లా కలిపి 13 కోట్ల మంది పేర్లను ఓటర్ జాబితానుంచి ఈసీఐ తొలగించింది. ఇది మొత్తం 14.1 శాతం ఓట్లకు సమానం.సర్' ప్రక్రియకు సంబంధించిన కీలక వివరాలివి. మొదట బిహార్‌లో ప్రారంభమైన సర్ ప్రక్రియ ఇప్పటివరకు మూడు దశల్లో కొనసాగింది. మహారాష్ట్రలో అత్యధికంగా 2.07 కోట్ల ఓట్లను తొలగించింది. ఆ తర్వాత కర్ణాటకలో 1.08 కోట్ల ఓట్లు తొలగిపోయాయి. ఆ తర్వాత ఎక్కువ ఓట్లు తొలగిపోయిన మూడో రాష్ట్రం తెలంగాణ. ఇక్కడ ఏకంగా 73.39 లక్షల ఓట్లు తొలగిపోయాయి. ఓటర్ల శాతం పరంగా చూస్తే ఢిల్లీలో అత్యధికంగా 32.8 శాతం ఓట్లు తొలగిపోయాయి. ఢిల్లీలో 47.57 లక్షల ఓట్లు, తర్వాత ఏపీలో 44.90 లక్షల ఓట్లు తొలగిపోయాయి. అయితే, ఇది తుది జాబితా కాదు. డ్రాఫ్ట్ మాత్రమే. ప్రస్తుతం ఈ జాబితాలో ఓట్లు గల్లంతైన వారు తగిన డాక్యమెంట్లతో సంబంధిత అధికారులను సంప్రదించాలి. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులైన వారి పేరును ఓటర్ల జాబితాలో చేరుస్తారు. అలా, పేర్లు గల్లంతైన వారు తమ అభ్యంతరాలు తెలుపుతూ సమీక్ష కోరే అవకాశం ఉంది. ఇవన్నీ పూరైన తర్వాత దేశవ్యాప్తంగా పూర్తిస్థాయి ఓటర్ల జాబితా వెలువడుతుంది. ఓటరు జాబితాలో మీ పేరు ఉందో, లేదో తెలుసుకోవాలనుకుంటే జశీవతీం.వఱఅ.స్ర్తశీఅ.అఅ ను సంప్రదించాలి. లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో కూడా చెక్ చేసుకోవచ్చు. పూర్తిగా జాబితా నుంచి పేరు గల్లంతైతే ఫాం 6, జాబితాలో పేరు ఉంచడానికి లేదా తొలగించడానికి తగిన అభ్యంతరాలపై ఫాం 7, జాబితాలో పేరుండి వివరాలు తప్పుగా ఉంటే ఫాం 8 దరఖాస్తు నింపాల్సి ఉంటుంది. అవసరమైతే బూత్ లెవల్ ఆఫీసర్‌ను కూడా సంప్రదించవచ్చు.

నేపాల్‌లో మృత్యుఘోష.

మొదటి తరువాయి



275 మందికిపైగా భారతీయులు, 128 మందికిపైగా భారత సంతతికి చెందినవారి అడ్రస్ ఇప్పటికీ తెలియలేదని చెప్పారు. సహాయక పనుల్లో భారతీయ బృందాలు 19 మంది ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందం ఖాట్మండులో సహాయక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. అదనంగా భారత్ నుండి సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కాపాడే బృందం కూడా నేపాల్ అధికారులకు సాయంగా ఉన్నారని చెప్పారు. చిలిమె విద్యుత్ కేంద్రం సొరంగంలో చిక్కుకున్న వారిని వెలికితీసే పనుల్లో నిమగ్నమై ఉన్న భారతీయ సాంకేతిక బృందాన్ని నేపాల్‌లో భారత రాయబారి నవీన్‌శ్రీవాస్తవ గురువారం కలిశారు. ఆధునికమైన యంత్రాలను వినియోగించడం ద్వారా సొరంగంలోపల 100 మీటర్ల వరకు సాంకేతిక బృందం చేరుకోగలిగిందని చెప్పారు. సొరంగంలో మరింత ముందుకు వెళ్లడం కోసం భారీ యంత్ర సామగ్రిని వినియోగించే ప్రణాళికలో భారతీయ సాంకేతిక బృందం ఉందని ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో శ్రీవాస్తవ పేర్కొన్నారు.
రంగంలోకి కార్గో డ్రోన్లు
వరద బాధిత్ ప్రాంతాలకు చేరుకోవడం అత్యంత సవాల్‌తో కూడుకున్నదని ఐక్యరాజ్యసమితి (రాస) హెచ్చరించింది. సహాయక చర్యల్లో భాగంగా ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని చేరవేయడానికి హెలికాప్టర్లు, కార్గో డ్రోన్లను వినియోగించడంపై ప్రస్తుతం చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది. విపత్తు తీవ్రత, సంభవించిన నష్టం భారీగా ఉందని ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ లిలా పీటర్స్ యామియా ఖాట్మండులో మీడియాతో అన్నారు. "నివాసాలు కోల్పోయినవారిలో 84 శాతం మంది వచ్చిన 800 మందికిపైగా పర్యాటకులు ఉన్నార'ని తెలిపారు.
పోర్టర్లే దిక్కు
ట్రెక్కింగ్ చేసేవారు, శిఖరాలను అధిరోహించేవారి కోసం భారీ మొత్తంలో సామగ్రిని పర్వతాల మీదుగా మోసుకువెళ్లడంలో దిట్టలైన నేపాల్ పోర్టర్లు ప్రస్తుతం పరిస్థితుల్లో అక్కరకు వస్తారని ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ తెలిపారు. వరద బాధితులకు సాధ్యమైనంత త్వరగా సాయం అందించడంలో పోర్టర్ల సేవలను వినియోగించుకుంటామని చెప్పారు.

కొండా సురేఖ బర్తరఫ్

-రాజీనామాకు నిరాకరించిన సురేఖ
-బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
-గవర్నర్ కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
-సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
-చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు



హైదరాబాద్,
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్టానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూదిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో-కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ-సంతోష్ నగర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

నన్ను తొలగించడం కుట్రే..

మొదటి తరువాయి

చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు. తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే "దుష్టశక్తులు" తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. తన మీద, తన మాజీ ఓఎస్డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉందని అన్నారు. మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా? గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు. తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు.

తెలంగాణ, ఏపీలో వానలు...

మొదటి తరువాయి

మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో అల్పపీడనం కొనసాగుతుండగా, దానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. దీనికి తోడు, మధ్యప్రదేశ్ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతోందని, వీటి ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు చేపల వేట కోసం బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున, ప్రజలు విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద ఉండరాదని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

రష్యా ఆయిల్ కొంటాం

మొదటి తరువాయి

అయితే, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆపడానికి తాము అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చింది. అంతేకాదు, ఇది యుద్ధాల యుగం కాదని, చర్చ, దౌత్యంతోనే సమస్యను పరిష్కరించుకోవాలని, ఉక్రెయిన్, రష్యాల యుద్ధంపై తమ వైఖరి ఇదేనని జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్‌పై యూరప్ దేశాలు, అమెరికా కూడా ఆక్షేపణ వ్యక్తంచేశాయి. వార్ మెషిన్‌కు భారత్ ఇంధనం అందిస్తున్నదని, ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్న రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేసి పరోక్షంగా ఈ యుద్ధానికి భారత్ దోహదపడుతున్నదని యూరప్ దేశాలు ఆరోపణలు గుప్పించాయి. కానీ, భారత ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోలేదు. తమ దేశ ప్రజల అవసరాలు తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని, వాస్తవానికి పశ్చిమాసియా యుద్ధంతో మార్కెట్‌లో ఏర్పడ్డ కొరతకు తాము కొంత కళ్లెం వేస్తున్నామని, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయకుంటే అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్‌లో పరిస్థితులు మరింత తీవ్రమవుతాయని నిపుణులు చెబుతున్నారు.
మా కొనుగోళ్లతో యుద్ధం జరగట్లేదు
ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో మీడియాతో జైశంకర్ మాట్లాడుతూ.. 'రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేస్తారా? లేక ఉక్రెయిన్‌పై యుద్ధానికి పరోక్షంగా దోహదపడతారా? అని ప్రశ్న వచ్చింది. 'ఈ ప్రశ్నకు కారణమేంటో నాకు తెలుసు. ప్రపంచ ఇంధన పరిస్థితి సంక్షోభం వైపు వెళ్తుండగా 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన అవసరాలు తీర్చే ముఖ్యమైన సవాలుపై మీరంతా ఒకసారి ఆలోచించాలి. మరొక విషయం, ఈ యుద్ధం మొదలై ఐదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నది.

కాంగ్రెస్‌కు డెడ్‌లైన్

మొదటి తరువాయి

మహాధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు చేరుకున్న ఆయన బైపాస్ మీదుగా సభాస్థలి అయిన ఎన్ఎస్పీ క్యాంపు వరకు రోడ్ షో నిర్వహించారు. ఆయనతో కలిసేందుకు రైతులు పోటీలు పడ్డారు. రోడ్ షో అనంతరం సభాస్థలికి చేరుకున్న కేటీఆర్...తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ హయాంలో సాగర్ ఆయకట్టు కళకళలాడితే, నేడు పంటలు లేక దుర్భర పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ధర్నాకు పిలుపునివ్వగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి చలిజ్వరం పట్టుకుందని, రైతు వ్యతిరేక కుట్రలను కచ్చితంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి పండిందని, కానీ నేడు సాగర్ ఆయకట్టులో నీళ్లు లేకపోవటం వల్ల ఎండిపోతున్నాయని తెలిపారు. సంతలో అడ్డాస్ పాట పాడినట్లు అబద్ధాలుగా 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రైతు డిక్లరేషన్ పేరిట రైతులను మోసపుచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించి ఎండగట్టారు.

నీళ్లు ఉన్నా ఇవ్వడం లేదు

నాగార్జున సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ, పంటలకు నీళ్లు విడుదల చేయడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా నీళ్లు ఇవ్వలేకపోతున్నారని ఖబర్ అని హెచ్చరించారు. ఇక్కడ నీళ్లు లేవంటున్న మంత్రులు సాగర్ గుండంలో దూకితే నీళ్లు ఉన్నాయో లేదో తెలుస్తుందన్నారు. సాగర్ ఆయకట్టుకు నీరు ఇవ్వని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వెలుగుపల్లి ప్రాజెక్టు ద్వారా 52 టీఎంసీల నీటిని ఆంధ్రాకు తరలిస్తున్నారని, సీఎం మంత్రులు ఆంధ్రా గులాములై అమ్ముడుపోయారని ఆరోపించారు. 2003లోనే కేసీఆర్ పాదయాత్ర చేసి నీటిని సాధించారని గుర్తుచేశారు. కేసీఆర్ స్ఫూర్తితో మరో రైతు ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. పది రోజుల గడువులోగా సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మంది రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నీటిని ఏపీ ప్రభుత్వం అక్రమంగా తరలించుపోతున్నా కనీసం ప్రశ్నించలేని చేతగాని సీఎం రైతులకు అండగా ఉంటానని మోసపు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. జిల్లాకు చెందిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన శాఖకు సంబంధించిన విషయాలపై కూడా స్పష్టత లేకుండా ఉన్నాడని విమర్శించారు. సాగర్ లో 180 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నా ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు ఎందుకు సాగునీటిని విడుదల చేయడం లేదో రైతాంగానికి స్పష్టంగా చెప్పాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలు, ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చేతగానితనంపై సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జగదీష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి క

జడ్పీ సీఈవో పర్యటన.. అభివృద్ధి పనుల పరిశీలన

-భవన నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలి



గాంధారి: సెప్టెంబర్ 3 (మహాప్రభ)
జెడ్పీ సీఈవో చందర్ గాంధారి మండలంలో బుర్గుల్, కరక్ వాడి, గాంధారి గ్రామ పంచాయతీలను సందర్శించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. బుర్గుల్ గ్రామ పంచాయతీలో స్వయం సహాయక సంఘం (ఎస్ హెచ్ జీ) భవన నిర్మాణం, సముదాయ మొక్కల పెంపకం (కమ్యూనిటీ ప్లాంటేషన్) పనులకు మార్కౌట్ ఇచ్చారు. కరక్ వాడి గ్రామ పంచాయతీలో మురుగు కాలువ చివర ఇంకుడు గుంత (డ్రెయిన్ ఎండ్ సోక్ పిట్) మరియు సముదాయ ఇంకుడు గుంత (కమ్యూనిటీ సోక్ పిట్) పనులను పరిశీలించారు. గాంధారి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్ బి ఎం) కింద జరుగుతున్న సముదాయ మరుగుదొడ్ల సముదాయం (కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ – సి ఎస్ సి) పనులను పరిశీలించి, పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే మురుగు కాలువ చివర ఇంకుడు గుంత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచులు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ (ఏపీవో), టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ), పంచాయతీ కార్యదర్శులు (పీసీ), ఫీల్డ్ అసిస్టెంట్లు (ఎఫ్ఏ) ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చందాయిపేట గ్రామ ప్రజలకు అప్పన్న హస్తం బుడ్డ భాగ్యరాజ్

-సేవలతో చిరునామాగా నిలుస్తున్న యువనేత

-భావితరాలకు ఆదర్శం



చేగుంట సెప్టెంబర్ 3,(మహాప్రభ)
మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మతి భీమని లక్ష్మి కీర్తిశేషులు నరసింహులు కనిష్ట పుత్రిక కుమారి తేజ వివాహము నిశ్చయమైనది , గ్రామ ప్రజల ఆశీర్వాదంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొన్న చందాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కుమారి తేజ వివాహమునకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు,
గ్రామంలో శుభ అశుభ కార్యక్రమాలలో తన వంతు ఆర్థిక సహాయం ఎల్లవేళలా లా ఉంటుందని తన గ్రామం రుణం తీర్చుకునే అవకాశం ఎప్పుడు వచ్చినా వినియోగించుకొని అందరికీ బాసటగా ఉంటానని వారి సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు, ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ ఎర్రబాలమల్లు మాజీ కో ఆప్షన్ లావణ్య, ఎర్ర దుర్గయ్య , కుంటెల్లి నరసింహులు ,మరియు గ్రామస్తులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

నేడే కొండమల్లెపల్లి అంబేద్కర్ చౌరస్తాలో వంటావార్పు

దేవరకొండ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిరసిస్తూ, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నాము.
సమయం: ఉదయం 10:00 గంటలకు
వేదిక: కొండమల్లెపల్లి పట్టణం, అంబేద్కర్ చౌరస్తా
దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్
ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గంలోని మహిళలు, వికలాంగులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.
మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి! కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం! బీఆర్ఎస్ పోరాటంలో భాగస్వాములమవుదాం!
–



ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

మిడ్జిల్, -03సెప్టెంబర్ (మహాప్రభ).
: మిడ్జిల్ మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలో బంగారు మైసమ్మ బండ్లు బోనాల వేడుకలను గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదా శ్రీశైలంతో పాటు భీమ్‌రాజు, వెంకటయ్య, శీను, ప్రదీప్‌రెడ్డి, శేఖర్, శ్రీశైలం, ఉమేష్, లాలయ్య, ఆంజనేయులు, యాదయ్య, లక్ష్మయ్య తదితర గ్రామ పెద్దలు, ప్రజలు పార్టీలకు అతీతంగా పాల్గొని బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తుల సందడితో ఉత్సాహంగా సాగింది.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వ్యతిరేకి

-గవర్నర్ లేఖను ఉపసంహరించుకోవాలి

-సామాజికవేత్త : శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
కొండ సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్ కు లేఖ పంపడాన్ని ఉపసంహరించుకోవాలి లేకపోతే రాష్ట్ర వ్యాప్త బిసి ఉద్యమం ఉధృతం చేస్తాం. సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక. తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి నుండి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని గవర్నర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాయడం బీసీలకు ద్రోహం చేసినట్లే అని సామాజికవేత్త , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీల ద్రోహిగా చరిత్రలో మిగిలి పోయే విధంగా
బీసీలకు ద్రోహం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చరిత్రలో బీసీల ద్రోహిగా, బీసీల నిష్ణక్ష పార్టీగా ప్రజా సంగ్రామంలో నిలదీసేటటువంటి అవకాశం వచ్చిందని, బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగకుండా మాకు రావాల్సినటువంటి వాటా రాష్ట్ర ప్రభుత్వంలో రాజకీయంగా దక్కకుండా అగ్రవర్ణాలకు రాజకీయ పదవులు కట్టబెట్టడానికి మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయడాన్నీ ఆదేశాలు జారీ చేయడాన్నీ ఖండిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వాలు బీసీలకు అనుకూలంగా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండా సురేఖ కూతురు సుస్మిత పటేల్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని, రేవూరి ప్రకాష్ రెడ్డి మళ్లీ పరకాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే అవుతారాని, నేనే 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రినని అవుతానని అనడం పార్టీ ధిక్కరణ కాదా, తెలంగాణ నీ జాగీరా నీవి అనుచిత వ్యాఖ్యలు కావా, మీకో న్యాయం మాకు న్యాయమా బీసీల మొత్తం తలుచుకుంటే మీ ముఖ్యమంత్రి సేటు కూల్చుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వర్, పున్న వెంకటేష్ నేత, పున్న బిక్షమయ్య, నటువ సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండలో కేటీఆర్ కి ఘన స్వాగతం!



దేవరకొండ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మిర్యాలగూడలో జరగనున్న ' ప్రజా గర్జన' భారీ బహిరంగ సభకు వెళ్తున్న బి.ఆర్ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ (కె.టి.ఆర్.) ని నల్గొండలోని వేడుక కన్వెన్షన్ హాల్‌లో దేవరకొండ బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.
మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో కేటీఆర్ కి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్. నాయకులు కేతావత్ భీల్య నాయక్, కౌన్సిలర్ అంజి గౌడ్, నేనావత్ అనిల్, నేనావత్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కబ్జాకు యత్నించిన సర్పంచ్ భర్త, కొడుకుపై కేసు నమోదు

- జోగిపేట ఎస్ఐ గిరి శ్రీకాంత్



మెదక్ జిల్లా -03సెప్టెంబర్ (మహాప్రభ).
తనకు చెందిన 3.5 గుంటల భూమిలో అక్రమంగా చొరబడి షెడ్డు వేసిన సర్పంచ్ భర్త,కొడుకుపై బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు జోగిపేట ఎసై గిరి శ్రీకాంత్ గురువారం తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా అందోల్ మండలం కన్సన్ పల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి భూమిలో అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త మహిపాల్ ఆయన కొడుకు ప్రవీణ్ (మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు)అక్రమంగా చొరబడి షెడ్డు వేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై బాధితుడు వారిని సంప్రదించగా ఆ స్థలం మాదేనని అందుకే షెడ్డు వేసామని బెదిరించాడన్నారు.దీంతో బాధితుడు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు మహిపాల్,ఆయన కొడుకు ప్రవీణ్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

గంజాయి నిందితులను కోర్టులో హాజరు పరిచిన తూప్రాన్ పోలీస్‌లు

షబాష్‌పల్లి కంపెనీలో పనిచేయడానికి వచ్చిన ఐదుగురు గంజాయి నిందితులు అరెస్ట్ -- కోర్టులో హాజరు



తూప్రాన్ సెప్టెంబర్ 3,(మహాప్రభ)
ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అలావుద్దీన్, లవకుష్, హన్స్రాజ్, దినేష్, యస్తామికుమార్ అనే ఐదుగురు వ్యక్తులు షబాష్‌పల్లి ప్రాంతంలోని కంపెనీలో పని చేసేందుకు వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వీరిలో అలావుద్దీన్ మరియు లవకుష్ ఉత్తరప్రదేశ్ నుండి తమ వెంట సుమారు 100 గ్రాముల గంజాయిని తీసుకువచ్చినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు తూప్రాన్ పోలీసులు నిన్న వీరిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో దర్యాప్తు కొనసాగించగా, గంజాయి వ్యవహారంతో సంబంధం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు హన్స్రాజ్, దినేష్ మరియు యస్తామికుమార్లను కూడా పోలీసులు గుర్తించారు. మొత్తం ఐదుగురిపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఈరోజు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కార్యక్రమం తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా, ఎస్ఐ గంగరాజు, ఎస్ఐ యాదగిరి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కలిగి ఉండటం మరియు వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ పోలీసులు హెచ్చరించారు.

ఎండి.బంద గి మృతదేహానికిపూలమాల నివాళులర్పించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
దేవరకొండ నల్గొండ జిల్లా డిండి మండల పరిధిలో కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు ఎండీ.బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ బందగీ మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఉప్పుగంటి అంజల్ రావు, పేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

-రాధా-కృష్ణుల వేషధారణలో అలరించిన విద్యార్థులు

-ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య



చింతపల్లి, -03సెప్టెంబర్ (మహాప్రభ).
చింతపల్లి మండలం కుర్మేడు గేటు సమీపంలోని నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రాధా–కృష్ణుల, గోపికల వేషధారణలలో చేసిన నృత్యాలు, భక్తి గీతాల ఆలాపనలు, సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథి అనంతుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, కర్తవ్యనిష్ఠ, మరియు నిజాయితీకి నిలువెత్తు రూపమని కొనియాడారు. నేటి తరం విద్యార్థుల్లో భారతీయ సంస్కృతిని, నైతిక విలువలను పెంపొందించేందుకు విద్యాసంస్థల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాంధారి ప్రజలకు ఉచితంగా డెడ్ బాడీ ఫ్రీజర్ సేవలు

-గ్రామ కమిటీ మానవతా.. సేవ



గాంధారి: సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మండల కేంద్ర ప్రజలకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.
ఈ ఫ్రీజర్ బాక్స్ శుక్రవారం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వచ్చిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఎవరికైనా అవసరం ఉన్నవారు. ఈ సేవను ఉచితంగా తీసుకెళ్లవచ్చని తెలిపారు.అత్యవసర సమయంలో బంధువులు రావాల్సి ఉన్నప్పుడు లేదా ఇతర కారణాల వల్ల మృతదేహాన్ని భద్రపరచాల్సి వచ్చినప్పుడు ఈ ఫ్రీజర్ ఎంతో ఉపయోగపడుతుందని, కావున గాంధారి ప్రజలందరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎల్లు రామస్వామి, దర్శస్తు రవి, జంగూర్ హన్మండ్లు, కమ్మరీ సురేష్, హరాలే సురేష్, లైన్ రమేష్, రవి, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు తెలిపారు. గ్రామాభివృద్ధి కమిటీ చేస్తున్న ఈ మానవతా సేవ పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాథమిక పాఠశాలలో దుస్తుల పంపిణీ

-మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి



గాంధారి సెప్టెంబర్ 02 (మహాప్రభ)
మండల కేంద్రంలోని గౌరారం కలాన్ జిల్లా పరిషత్ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సువర్ణ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరై నాణ్యమైన విద్యను అభ్యసించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే పుస్తకాలు, నోట్ బుక్కులను సక్రమంగా వినియోగించుకుని అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా చూసుకోవాలని ఉప సర్పంచ్ కృష్ణమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, మాధవి, సంగమేష్, సావిత్రి రవీందర్, మేకల స్వప్న రమేష్, చాకలి రమేష్, కళ్యాణ్ గౌడ్, పోతరాజు, దత్తు, సాయిరాం, బైరి పోచయ్య, సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో ఆరో వార్డులు సీసీ రోడ్డు పనులు ప్రారంభం

.మెదక్ జిల్లా -03సెప్టెంబర్ (మహాప్రభ)





మెదక్ పట్టణం లోని ఆరో వార్డులో ఎమ్మెల్యే కృషి వల్ల సిసి రోడ్డుకు పనులు ప్రారంభించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి వల్ల మంజూరు అయిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మందు గుల గంగాధర్ , కౌన్సిలర్ హరిత నర్సింగ్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ , కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ , సంఘ శ్రీకాంత్, మహమ్మద్ మజీద్ పాషా, ఉదయ్ కిరణ్, అంజయ్య,సాయికృష్ణ. ఆరోవాడు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాం.. పదవులు మాత్రం ఇతరులకా..?

-కాంగ్రెస్‌లో నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఎప్పుడు? హరి గౌడ్



మిడ్జిల్,-03సెప్టెంబర్ (మహాప్రభ)
మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో జెండా మోసి, గ్రామగ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కడం లేదని మిడ్జిల్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు హరి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ కార్యకర్తలను సమన్వయం చేసి, పార్టీ కమిటీల ఏర్పాటుతో పాటు పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించానని తెలిపారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడ్డ కార్యకర్తలను పక్కన పెట్టడం బాధాకరమన్నారు.నామినేటెడ్ పదవి ఇస్తామని ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయని పేర్కొంటూ, “కష్టకాలంలో జెండా మోసింది మేము.. పదవులు అనుభవిస్తున్నది వేరేవారా?” అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్ఠానం, స్థానిక నాయకత్వం స్పందించి కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని హరి గౌడ్ కోరారు.

బీఆర్ఎస్‌కు షాక్. కాంగ్రెస్ లోకి. కుటుంబాలు

మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం అజ్మాపురం కొట్టాలగడ్డ తండాలో భారీ చేరికలు.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 3 (మహాప్రభ)
దేవరకొండ నల్గొండ జిల్లా పీఏ పల్లి మండల పరిధిలోని. గురువారంకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులైన చేరిక పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలి ఎమ్మెల్యే బాలునాయక.పీఏ పల్లి:పీఏ పల్లి మండలం అజ్మాపురం గ్రామ పరిధిలోని కొట్టాలగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు కూడా లేకపోయేవారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి. నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామ. తెలిపారు.

ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బాలు నాయక్.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ. కొట్టాలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.అందరూ ఐక్యతతో, సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందనిగ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.
కాంగ్రెస్‌లో చేరిన పలు కుటుంబాల .ప్రతినిధులు జాటావత్ మోహన్, కత్తుల రవీందర్, కత్తుల అరుణ, జటావత్ రేణుక, జటావత్ శ్రీరామ్, జటావత్ లలిత, జటావత్ బాబురావు, జటావత్ చిట్టి, జటావత్ రాము, జటావత్ సింధు, జటావత్ జై రామ్, జటావత్ రోజా, తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నాయిల ఉమామహేశ్వర్, శివర్ల శ్రీనయ్య, సుక్కు నాయక్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలతో చర్చకు కాంగ్రెస్ సవాల్ బిఆర్ఎస్

పార్టీలో నెలకొన్న పరిస్థితులు సక్కదిద్దుకోవాలి.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 3 (మహా ప్రభ)
పీఏ పల్లి మండలంలో దేవరకొండ ఎమ్మెల్యేబాలు నాయక్‌ను విమర్శించే నైతిక హక్కు
రవీంద్రకుమార్‌కు లేదు ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం రవీంద్రకుమార్ సిద్ధమా
పీఏ పల్లి అభివృద్ధిపై ఆధారాలతో చర్చకు కాంగ్రెస్ సవాల్
పీఏ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పై మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ చేసిన ఆరోపణలు పూర్తిగా అర్థరహితమైనవి నిరాధారమైనవి, కల్పితమైనవని పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి అన్నారు గురువారం అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సొంత పార్టీలో అంతర్గత విభేదాలు వ్యతిరేకత పెరుగుతుండటంతో రాజకీయ అసహనంతో రవీంద్రకుమార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలు నాయక్‌పై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని సతీష్‌రెడ్డి విమర్శించారు ముందుగా తన పార్టీలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దుకోవాలని ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాలని సూచించారు కాంగ్రెస్ అండతో ఎదిగి.అదే పార్టీపై విమర్శలా తన రాజకీయ ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ కూడా ఒక దశలో అండగా నిలిచిన విషయాన్ని రవీంద్రకుమార్ మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు తనకు రాజకీయంగా అవకాశం కల్పించిన పార్టీనే ఇప్పుడు విమర్శించడం ఆయన రాజకీయ కృతజ్ఞతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు తన రాజకీయ జీవితంలో సాధారణ కార్యకర్తలకు ఎంతమేరకు అండగా నిలిచారో రవీంద్రకుమార్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే బాలు నాయక్ అని తెలిపారు ఉత్తర్వులు తేవడం వేరు పనులు పూర్తి చేయడం వేరు ఎన్నికలకు ముందు కొన్ని ఉత్తర్వులు అనుమతులు తీసుకురావడాన్ని తానే అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు ఉత్తర్వులు తీసుకురావడం ఒక ప్రక్రియ అయితే వాటిని అమలు చేసి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మరో ప్రక్రియ అని స్పష్టం చేశారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆస్తుల గురించి మాట్లాడుతున్న రవీంద్రకుమార్ ముందుగా తన ఆస్తుల వివరాలతో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ చేశారు
మీరు సిద్ధమైతే మేమూ సిద్ధమే వేదిక మీరు నిర్ణయించండి బహిరంగ చర్చకు మేము వస్తాం అని నెర్మటి సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు ఎమ్మెల్యే బాలు



నాయక్ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించడం సరికాదన్నారు రాజకీయాల్లో విధానాలు అభివృద్ధి పనులపై విమర్శలు చేయవచ్చుగానీ వ్యక్తిగత అంశాలను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు
పీఏ పల్లి అభివృద్ధిపై ఆధారాలతో చర్చకు సిద్ధం
పీఏ పల్లి మండలానికి గతంలో తాను తీసుకొచ్చిన ఉత్తర్వులు అనుమతులను రవీంద్రకుమార్ బహిరంగంగా చూపించాలని తాము కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు ఆధారాలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని సతీష్‌రెడ్డి తెలిపారు
23 ప్రధాన రహదారులు అభివృద్ధికి నిదర్శనం
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పీఏ పల్లి మండలంలో అనేక గ్రామాలను కలుపుతూ ప్రధాన రహదారి పనులు చేపట్టామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
1.నక్కలపెంట తండా--అజ్మాపురం వరకు బీటీ రోడ్డు.
2.ఎర్రగుంట తండా--నేనావత్ తండా వరకు బీటీ రోడ్డు.
3.పిల్లిగుండ్ల తండా--దుద్యాల వరకు బీటీ రోడ్డు.
4.పుట్టంగండి--పావురాలగట్టు వరకు బీటీ రోడ్డు.
5.ఎల్లాపురం--పెద్దగట్టు వరకు బీటీ రోడ్డు.
6.పర్వేదుల--నంబాపురం వరకు బీటీ రోడ్డు.
7.కోనమేకలవారిగూడెం--పీడబ్ల్యూడీ సాగర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు.
8.అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (ఏకేబీఆర్)--తిరుమలగిరి వరకు బీటీ రోడ్డు.
9.పీఏ పల్లి--పొగాకువారిగూడెం వరకు బీటీ రోడ్డు.
10.లింగాపురం--చింతకుంట్ల వరకు బీటీ రోడ్డు.
11.చిలకమర్రి--బాలాజీనగర్ వరకు బీటీ రోడ్డు.
12.మాదాపురం--పో ల్కంపల్లి వరకు వంతెనతో సహా రోడ్డు నిర్మాణం.
13.మాదాపురం--కోదండపురం వరకు బీటీ రోడ్డు.
14.మాదాపురం--ఆర్‌అండ్‌బీ సాగర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు.
15.మేడారం--మదారిగూడెం వరకు డీటీ రోడ్డు.
16.దుగ్యాల--వడ్డెరగూడెం వరకు బీటీ రోడ్డు.
17.వద్దిపట్ల--పెద్దగుమ్మడం వరకు బీటీ రోడ్డు.
18.వద్దిపట్ల--గడ్డమీద తండా వరకు బీటీ రోడ్డు.
19.వద్దిపట్ల--పడమటి తండా వరకు బీటీ రోడ్డు.
20.గుడిపల్లి--జింకలవారిగూడెం వరకు బీటీ రోడ్డు.
21.గణపురం--కోదండపురం వరకు బీటీ రోడ్డు.
22.భీమనపల్లి--రాయినిపాలెం వరకు బీటీ రోడ్డు.
23.భీమనపల్లి--గనిపల్లి వరకు బీటీ రోడ్డు
మరో 11రోడ్లు మంజూరు త్వరలో పూర్తి చేస్తాం
ఇవే కాకుండా మరో 11 రోడ్లకు కూడా మంజూరీలు లభించాయని వాటి పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు గతంలో మట్టి రోడ్లుగా ఉన్న అనేక మార్గాలను బీటీ రోడ్లుగా మార్చిన చరిత్ర ఎమ్మెల్యే బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీదేనని సతీష్‌రెడ్డి అన్నారు మేము మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తే అప్పట్లో మీరు వేసిన రోడ్లపై ఇంతవరకు తట్ట మట్టి కూడా పోయలేని పరిస్థితి మీది అభివృద్ధి పనులపై మాట్లాడే ముందు మీ హయాంలో జరిగిన పనులు ప్రస్తుతం జరుగుతున్న పనులను ప్రజల ముందు పెట్టండి అని రవీంద్రకుమార్‌ను ఉద్దేశించి విమర్శించారు ఈ అభివృద్ధి పనులపై రవీంద్రకుమార్‌కు ఏమైనా సందేహాలు ఉంటే అధికారిక వివరాలు ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు మరోసారి సవాల్ చేశారు ప్రజలకు కావాల్సింది అభివృద్ధి ఆరోపణలు కాదు దేవరకొండ నియోజకవర్గ ప్రజలు రాజకీయ ఆరోపణల కంటే అభివృద్ధిని కోరుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు
అధికారం శాశ్వతం కాదని ప్రజాస్వామ్యంలో అహంకారం గర్వం ఎక్కువకాలం కొనసాగవని అన్నారు వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని హితవు పలికారు
నిరాధార ఆరోపణలు చేసినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల కళ్లకు కనిపించకుండా చేయలేరని రవీంద్రకుమార్ ఇకనైనా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి అన్నారు
ఈ కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో పీఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి మద్దిమడుగు రామస్వామి మాజీ ఎంపీపీ సత్యనారాయణరెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తూటిపల్లి సత్తెమ్మ, నాగేష్,రాగం అంజయ్య,గొంగిడాల వెంకటయ్య, నేనావత్ అనిత,లక్ష్మణ్ నాయక్, ఇస్లావత్ బుజ్జి,నాగు నాయక్,రమేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మద్దిమడుగు ముత్తయ్య,గిరి శేఖర్, జింకల వెంకటయ్య, నారాబోయిన నారాయణ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శం పెద్దవంగరలో ఘనంగా '1000 రోజుల వికాస సంబరాలు'

-రూపకర్త, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాలతో హోరెత్తిన ర్యాలీ

-పాల్గొన్న మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు

పెద్దవంగర, సెప్టెంబర్ 3 (మహాప్రభ):
విధ్వంసకర పాలన నుంచి వికాసం వైపు సాగుతున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, ఇక్కడి ప్రజా సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయని మండల పార్టీ అధ్యక్షుడు రంగు మురళి కొనియాడారు. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపు మేరకు రాయపర్తి మండల కేంద్రంలో గురువారం "1000 రోజుల ప్రజాపాలన" విజయవంతమైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు మిన్నంటాయి.

?అంగరంగ వైభవంగా ర్యాలీ -- సంబరాల్లో నిండిన ఉత్సాహం

మండల అధ్యక్షుడు రంగు మురళి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



రైతు రుణమాఫీ చారిత్రాత్మకం -- సంక్షేమంలో నవ శకం

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను జారీ చేసి పేదలకు కొండంత అండగా నిలిచిందన్నారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నూతన సమూనాగా నిలిచిందని ప్రశంసించారు. ఒకే విడతలో బృహత్తర రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, అలాగే మహిళా సంఘాలను ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల యజమానులుగా తీర్చిదిద్దడం కాంగ్రెస్ ప్రభుత్వ విప్లవాత్మకమైన ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు.

కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి: కాంగ్రెస్ నేతల డిమాండ్

ప్రజా ప్రభుత్వం సాధిస్తున్న ప్రగతిని తట్టుకోలేక, తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి కూడా వెయ్యి రోజుల పాటు శాసనసభకు హాజరుకాని మాజీ సీఎం కేసీఆర్, తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంజన్‌రెడ్డీ.. ముందు నీ రికార్డు చూసుకో.. తర్వాత మేఘారెడ్డిపై మాట్లాడు!

-దగాకోరు ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టలేరు.. దమ్ముంటే ఆధారాలతో రండి

-మేఘారెడ్డిపై బురదజల్లితే బీఆర్ఎస్ నేతల గతాన్ని ప్రజల ముందుంచుతాం

మహా ప్రభ న్యూ వనపర్తి
జిల్లా ప్రజలను 3 ఎకరాలు కొన్నట్లు చూపించి 13 ఎకరాలు కబ్జా చేసింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదిన రూ. 1కోటి 13 లక్షలు గవర్నమెంట్ టాక్స్ ఎగ్గొట్టింది సాక్షాత్తు మాజీ మంత్రి కుమ్మరి నాగన్నకు గిఫ్ట్ డిడి ఎలా చేస్తారు కుమ్మరి నాగన్న మీ బంధువా..?

మీ దయాదుల... గిఫ్ట్ డిడి చేసేందుకు వాళ్లకు మీకు ఏం బంధుత్వం సంబంధం పెయిడ్ బ్యాచ్ తో మా ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావు మాజీ మంత్రి ఆత్మ అయిన మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ఎమ్మెల్యే భూమి కొనుగోలు, విక్రయాలలో ప్రధాన భూమిక పోషించారు మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే ఏ 1గా రఘుపతి రెడ్డి , ఎ 2గా అప్పటి మంత్రి మీరే కాబట్టి మీరు ఉండాలి ఏ3 మా ఎమ్మెల్యే ఉంటాడు ఎమ్మెల్యే నిబంధనలకు విరుద్ధంగా భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఆరోపణలపై వాస్తవాలు వెల్లడించిన వెల్టూర్ గ్రామస్తులు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ శివారులో 39 కుంటల భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటూ టిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పుడు ఆరోపణలు తప్పుడు ఫిర్యాదులపై గురువారం వెల్టూరు గ్రామ ప్రజలు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్న భూమికి సంబంధించిన వ్యక్తులు వాస్తవాలను మీడియాకు వెల్లడించారు గ్రామానికి చెందిన దానయ్య కి చెందిన భూమిని మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి టిఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ఇప్పించారు. తదనంతరం మేఘారెడ్డి నుంచి కొత్తకోట వారికి భూమి అమ్మించింది కూడా రఘుపతిరెడ్డి అని తెలిపారు రఘుపతి రెడ్డి ప్రధాన భూమిక పోషించి కొనుగోలు విక్రయాలు చేయించిన ఈ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా ఉంటే నిరుపేదలైన రైతులకు చేస్తానని మా దయగల ఎమ్మెల్యే మీడియా ముఖ్యంగానే చెప్పారు ఇప్పుడు రఘుపతి రెడ్డి దీనిని నిరూపించాల్సిన అవసరం ఉంది. వెల్టూర్ శివారులో 345, 446 సర్వే నెంబర్ లో గల కుమ్మరి వాళ్ళ ఇనాములో కుమ్మరి నాగన్న దగ్గర నుంచి విదేశాల్లో ఉండే ఎన్నారై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదిన పేరు మీద 3 ఎకరాల 19 గుంటల భూమిని కొనుగోలు చేసి మరో 8 ఎకరాల 6 కుంటలు కబ్జా చేసింది మీరు కాదా అని గ్రామస్తులు మాజీ మంత్రి ని సూటిగా ప్రశ్నించారు ఈ కొనుగోలు చేసిన భూమిని సైతం గిఫ్ట్ డిడి కింద రిజిస్ట్రేషన్ చేయించుకుని దాదాపు 1 కోటి 13 లక్షల రూపాయల ట్యాక్స్ ని ఎగ్గొట్టారన్నారు కుమ్మరి నాగన్న, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదినకు ఏం సంబంధం వల్లేమైనా బంధువుల, దాయాదుల, మరి ఏ విధంగా గిఫ్ట్ డిడ్ చేయించుకున్నారు నిరూపించాల్సిన అవసరం ఉందని వాళ్ళు సవాల్ చేశారు అవినీతి అక్రమాల కేరాఫ్ అడ్రస్ టిఆర్ఎస్ పార్టీ అని నీతి నిజాయితీగా పనిచేస్తున్న ఏకైక వ్యక్తి వనపర్తి శాసన సభ్యులు దయగల రెడ్డని అలాంటి వ్యక్తిపై నిందారోపణలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసుకోవాలని వారు పేర్కొన్నారు. తక్షణమే వెల్టూర్ శివారులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వదిన పేరు మీద కొనుగోలు చేసి కబ్జా చేసిన భూమిని వారికి అప్పజెప్పకపోతే



పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి కి మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి అమ్మించిన భూమి లవని పట్టా కాదని..

అందుకు సంబంధించి దానయ్య సతీమణి పేరుమీద 1987 నుంచి 2019 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయని ఈ విషయాన్ని ఎక్కడైనా నిరూపిస్తామని వారు పేర్కొన్నారు రాజకీయ లబ్ధి కోసం కొందరిపై ఒత్తిడి తెచ్చి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావని ఇలాంటి నిందారోపణలు మానుకొని

మీరు కబ్జా చేసిన కుమ్మరి వాండ్ల మాన్యాన్ని వారికి వెంటనే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై ఆరోపణలు చేసే ముందు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి తన గతాన్ని, తన హయాంలో జరిగిన భూ వ్యవహారాలను ఒక్కసారి తిరగేసి చూసుకోవాలని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మేఘారెడ్డిని దగా రెడ్డి కాదని దయగల మేఘా రెడ్డి అని అన్నారు ..? ప్రజల కోసం పనిచేస్తున్న దయగల మేఘారెడ్డిపై నోరు పారేసుకునే ముందు.. మీ హయాంలో ప్రజలకు ఏం చేశారో చెప్పే దమ్ముందా?" అంటూ నిలదీశారు. రాజకీయంగా ఎదుర్కోలేక అసత్య ఆరోపణలు, బురదజల్లుడు రాజకీయాలకు దిగడం మాజీ మంత్రి స్థాయికి తగదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. నిరంజన్‌రెడ్డి రాజకీయంగా ఇబ్బందుల్లో పడిన ప్రతిసారీ మేఘారెడ్డిపై ఆరోపణలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. 2023 ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు ఎందుకు గుణపాఠం చెప్పారో, నిరంజన్‌రెడ్డిని ఎందుకు ఇంటికి పంపారో ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజల తీర్పును కూడా అర్థం చేసుకోకుండా ఇంకా అదే పాత అహంకార ధోరణితో మాట్లాడితే వచ్చే రోజుల్లో మరింత రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మేఘారెడ్డిపై దళితుల భూములను అక్రమంగా ఇతరులకు అప్పగించారని ఇటీవల బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆరోపణల్లో ఒక్క శాతం నిజం ఉన్నా ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని, లేనిపక్షంలో తప్పుడు ఆరోపణలు చేసినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వక్రీకరించి దళితుల పేరును రాజకీయంగా ఉపయోగించుకోవడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎస్సీ, ఎస్టీల భూములపై ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ వివాదాలపై ముందుగా సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ఇతర ప్రభుత్వ నిర్మాణాల పేరుతో భూములు తీసుకున్న సందర్భాల్లో బాధితుల పక్షాన ఎందుకు నిలబడలేదని ప్రశ్నించారు. ధరణి వ్యవహారాల్లో సామాన్య ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులపై అప్పట్లో ఎందుకు స్పందించలేదని నిలదీశారు. 'అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గోడు వినిపించలేదు.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చి దళితుల భూముల పేరుతో రాజకీయాలు చేస్తారా? అంటూ కాంగ్రెస్ నాయకులు నిరంజన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టడం వల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, 2023 ఎన్నికల్లో ప్రజలు బ్యాలెట్ ద్వారా గట్టి సమాధానం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనకు పెద్దపీట వేస్తూ పేదలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమానికి చర్యలు చేపడుతోందని తెలిపారు. పట్టాలు, అసైన్‌మెంట్ భూములు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా అర్హులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మేఘారెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని, ఏ ఆరోపణ చేసినా ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని సూచించారు. లేదంటే బీఆర్ఎస్ నేతల గత పాలన, అప్పటి నిర్ణయాలు, భూ వ్యవహారాలపై కాంగ్రెస్ పార్టీ కూడా ఆధారాలతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తున్న తీరు, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం పట్ల ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు."మేఘారెడ్డిపై బీఆర్ఎస్ నేతలు ఎంత బురదజల్లితే.. అంతగా ప్రజల్లో ఆయనకు సానుభూతి, మద్దతు పెరుగుతోంది. అందుకే నిరంజన్‌రెడ్డి సహా బీఆర్ఎస్ నాయకులు అసహనంతో మాట్లాడుతున్నారు"అని ఎద్దేవా చేశారు. ఇకనైనా నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలతో మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. "మేఘారెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక ఆరోపణలతో దాడి చేయడం కాదు.. దమ్ముంటే ప్రజల ముందుకు రండి. మీ పాలనలో ఏం చేశారో లెక్క చెప్పండి. మేఘారెడ్డి చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై మేము లెక్క చెబుతాం. ఎవరి రికార్డు ఏంటో ప్రజలే తేల్చుతారు"అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, వనపర్తి జిల్లా ఎస్టి.సెల్ అధ్యక్షుడు సర్పంచ్ వాల్య నాయక్ పెద్దమందడి మండల అధ్యక్షుడు కొమ్ము వెంకటస్వామి, వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్ యాదవ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్,సర్పంచులు రవి నాయక్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



గాంధారి, సెప్టెంబర్ 3 (మహాప్రభ)
గాంధారి మండలం లోని గుర్జాల్ అడవి ప్రాంత పరిధిలోనీ కంపార్ట్మెంట్ నెంబర్ 749 లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకట్రాక్టర్ ను గురువారం పట్టుకొని గాంధారి అటవీరేంజ్ కార్యాలయానికి తరలించినట్లు ఎఫ్ఆర్ఓ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని వాగుల్లో ఇసుకతవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఆర్ఓ మొజాం, ఎఫ్ ఎస్ ఓ సుల్తాన్, ఫారెస్ట్ బీట్ అధికారి నవీన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆప్యాయంగా అన్నం వడ్డించిన పద్మక్క...



మెదక్ జిల్లా -03సెప్టెంబర్ (మహాప్రభ).
సమరభేరి సదస్సు అనంతరం రైతులు, నాయకులు, కార్యకర్తలకు స్వయంగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భోజనం వడ్డించారు.
ఎవరూ భోజనం చేయకుండా వెళ్లొద్దు.. అందరూ భోజనం చేసి వెళ్లాలి" అంటూ ఆప్యాయ పలకరించారు.రైతుల సమరభేరి సదస్సు అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి ఆప్యాయత చాటుకున్నారు. సదస్సుకు హాజరైన రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు స్వయంగా అన్నం వడ్డించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి భోజనం వడ్డిస్తూ ఆప్యాయంగా పలకరించారు.
రైతులు, నాయకులు, కార్యకర్తలు ఎవరూ భోజనం చేయకుండా వెళ్లవద్దని.. అందరూ భోజనం చేసి వెళ్లాలని కోరారు. సదస్సుకు దూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి స్వయంగా భోజనం వడ్డించడం పలువురిని ఆకట్టుకుంది."రైతుల కోసం పోరాటం మాత్రమే కాదు.. వారి బాగోగులు చూసుకోవడం కూడా మన బాధ్యత" అన్నట్లుగా పద్మా దేవేందర్‌రెడ్డి వ్యవహరించారు.
రైతులతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని చాటుతూ స్వయంగా అన్నం వడ్డించడంతో కార్యక్రమంలో ఆప్యాయ వాతావరణం నెలకొంది.

చిన్నారి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



గాంధారి, సెప్టెంబర్ 3 (మహాప్రభ)
మండల రాంలక్ష్మణ్ పల్లి గ్రామానికి చెందిన సురేష్ కుమార్తె అజ్మీర్ కీర్తన (7 సంవత్సరాలు) అనే చిన్నారికి తీవ్రంగా మూర్ఛలు (ఫిట్స్) రావడంతో కుటుంబ సభ్యులు అత్యవసర సంచార వైద్య సేవ అంబులెన్స్ కు కాల్ చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది చిన్నారికి మూర్ఛలు (ఫిట్స్) వస్తున్నట్లు గుర్తించి, అత్యవసర ప్రతిస్పందన కేంద్ర వైద్యుడు (ఈఆర్సీపీ డాక్టర్) సలహా మేరకు మూర్ఛలకు సంబంధించిన ఇంజక్షన్ (సూది మందు) ఇచ్చి, ఆక్సిజన్ సహాయం (ఆక్సిజన్ సపోర్ట్) అందిస్తూ ప్రాణాలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా ఆసుపత్రి (ఏహెచ్) కామారెడ్డికి తరలించి ప్రాణాలు కాపాడారు. చిన్నారి ప్రాణాలు కాపాడిన అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు (ఈఎంటీ) సురేష్, వాహన చోదకుడు (పైలట్) ప్రకాష్ గౌడ్ లను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

రామగిరి మండలం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన తులసి రామ్ గౌడ్



రామగిరి,-03సెప్టెంబర్, (మహాప్రభ స్వర్గీయ శ్రీపాద రావు ప్రియ శిష్యుడు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు,మరియు శీను బాబు ల నమ్మిన బంటు కాంగ్రెస్ పార్టీ విధేయుడు సీనియర్ నాయకుడు మాజీ ఉమ్మడి కమాన్పూర్ మండలం ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు మరియు రామగుండం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కన్ సింగ్ కు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ పక్షానప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేపాల్ వరద బాధితులకు కోసం లయన్స్ ఫౌండేషన్ రూ.1.89 కోట్ల విరాళం అందజేత

-లయన్స్ సంస్థలో సభ్యులుగా పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాం

-లయన్ డా.శరణ్య మారుతి యాదవ్



రామగిరి,-03సెప్టెంబర్, (మహాప్రభ) నేపాల్‌లో సంభవించిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు సహాయం అందించేందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా రూ.1 కోటి 89 లక్షల విరాళం అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రెసిడెంట్ లయన్ డా.శరణ్య మారుతి యాదవ్ అన్నారు.వరదల కారణంగా నేపాల్‌లో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,బాధితులకు అత్యవసర సహాయం,పునరావాసం మరియు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.ప్రపంచంలో ఎక్కడ విపత్తు సంభవించినా మానవతా దృక్పథంతో స్పందిస్తూ,బాధితులకు అండగా నిలిచే లయన్స్ వంటి గొప్ప సంస్థలో సభ్యత్వం తీసుకుని,లయన్స్ క్లబ్‌లో భాగస్వాములుగా సేవా కార్యక్రమాల్లో పనిచేస్తున్నందుకు మేమంతా గర్వపడుతున్నాము. సేవ,సహాయం, మానవత్వాన్ని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని పనిచేస్తున్న ఇలాంటి గొప్ప సంస్థలో సభ్యులుగా ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.
విపత్తు సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి మానవతా బాధ్యత అని ఆమె అన్నారు.సేవే లయన్స్ సంస్థకు ప్రధాన లక్ష్యమని తెలిపారు.వారి మార్గదర్శకం తో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ కూడా భవిష్యత్తులో సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి తన వంతు సహకారం అందిస్తుందని తెలిపారు.

ప్రతి ఒక్కరూ భాద్యతగా మొక్కలు నాటాలి

-పలు వార్డులలో వనమ హోత్సవ కార్యక్రమం నిర్వ హణ



/మెట్ పల్లి -03సెప్టెంబర్, (మహాప్రభ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వనమ హోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణం లోని 3,4,14,22,24 వార్డు లలో ఘనంగా మొక్కల పం పిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వార్డు ప్రజలకు మొక్కలను పంపి ణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లా డుతూ పెరుగుతున్న కాలు ష్యాన్ని అరికట్టడానికి, భవి ష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించడానికి ప్రతి ఒక్క రూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సం రక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిష నర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్లు బత్తుల న రేష్, పందిరి రమేష్, గుడి కందుల అజయ్ అంగడి పు రుషోత్తం,మాసుల ప్రవీణ్ బంగారు కాళ్ళ కిషోర్, దొని కేలా శిరీష పూదరి జ్యోతి, కో ఆప్షన్ మెంబర్ గజం ల క్ష్మి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ వార్డు ఆఫీస ర్స్,అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వార్డు ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశ్వశాంతిలో కృష్ణాష్టమి సందడి



/రాయికల్ -03సెప్టెంబర్, (మహాప్రభ) పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ప్రధానోపాధ్యాయులు మచ్చగంగాధర్ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీతారాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

" బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులు.. కాంగ్రెస్ వెయ్యి రోజుల్లో చేసి చూపించింది"





-దేవరకద్ర అభివృద్ధికి కొత్త బాటలు వేస్తున్నాం: ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి

- బ్రహ్మోస్ యూనిట్‌కు 416 ఎకరాలు.. 100 పడకల ఆసుపత్రి.. డిగ్రీ కళాశాల.. సబ్వే మంజూరు

దేవరకద్ర సెప్టెంబర్ 3 మహాప్రభ దేవరకద్ర : కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్నచింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సంబరాలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) పాల్గొన్నారు. అనంతరం దేవరకద్రలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. "బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వెయ్యి రోజుల్లోనే చేసి చూపించింది" అని ఎమ్మెల్యే అన్నారు.

బ్రహ్మోస్ యూనిట్‌కు 416 ఎకరాలు

దేవరకద్ర ప్రాంతంలో రక్షణ రంగ పరిశ్రమ ఏర్పాటుకు, బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కోసం 416 ఎకరాల భూమిని రక్షణ శాఖకు ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు.
బ్రహ్మోస్ యూనిట్ దేవరకద్రకు వస్తే ప్రాంత రూపురేఖలు మారడంతో పాటు భారీగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

వైద్య రంగానికి భారీ ప్రాధాన్యం

దేవరకద్రలో 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.
గత పదేళ్లలో వైద్య రంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు.

విద్యారంగంలో కీలక అడుగులు

దేవరకద్రలో డిగ్రీ కళాశాల, చిన్నచింతకుంటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే తెలిపారు.
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో కనీసం డిగ్రీ కళాశాల, చిన్నచింతకుంటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు.

దేవరకద్రకు సబ్వే మంజూరు

రైల్వే, రహదారి మార్గాల కారణంగా దేవరకద్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అండర్‌పాస్/సబ్వే కోసం అధికారులతో నిరంతరం చర్చలు జరిపామని ఎమ్మెల్యే తెలిపారు.
తమ కృషితో దేవరకద్రకు సబ్వే మంజూరైందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

28 వేల రేషన్ కార్డులు.. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో 28 వేల రేషన్ కార్డులు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు.
అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పెద్ద ఎత్తున ఇళ్లను మంజూరు చేస్తున్నామని, ఒక్క దేవరకద్ర పట్టణంలోనే 77 ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదని ఎమ్మెల్యే విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీ, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, ముస్లింలు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు వంటి హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.

విమర్శలకు అభివృద్ధే సమాధానం

బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో చేపట్టి పూర్తి చేస్తుండటాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే రోజుల్లో దేవరకద్ర నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజలిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితం..

-మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు.

-ఆరోగ్య రంగంలో మెదక్‌ను ఎవరికీ తీసిపోకుండా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే రోహిత్ రావు.



మెదక్ జిల్లా -03సెప్టెంబర్, (మహాప్రభ) మెదక్ నియోజకవర్గ ఆరోగ్య రంగం మరియు వైద్య విద్య అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సులు మంజూరయ్యాయి. నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు కళాశాలలో విద్యా, ప్రాక్టికల్ శిక్షణకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.
మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఈరోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.
సమావేశంలో మెదక్ ప్రాంతంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవల బలోపేతం, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం.మెదక్‌లో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమన్వయం చేస్తూ అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వైద్య విద్యకు సంబంధించిన సంస్థలను కూడా బలోపేతం చేయాలనే దిశగా ఆయన కృషి కొనసాగుతోంది. మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు ఈ ప్రయత్నాల్లో ఒక ముఖ్యమైన ఫలితంగా నిలిచింది. బస్సుల అందుబాటుతో విద్యార్థుల రవాణా సమస్యలు తగ్గడంతో పాటు కాలేజీకి సంబంధించిన విద్యా, ప్రాక్టికల్ కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుంది.అదేవిధంగా మెదక్ నర్సింగ్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను కొనసాగించనున్నట్లు సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన సౌకర్యాలను కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.మరోవైపు మెదక్ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంపై కూడా దృష్టి సారించారు. క్రిటికల్ కేర్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని సమావేశంలో వెల్లడైంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర మరియు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది. మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ మరిన్ని అభివృద్ధి చర్యలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పెరిక గోపాల్ వర్ధంతి వర్ధంతి

నల్గొండ,-03సెప్టెంబర్, (మహాప్రభ)) నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజారులో గల పెరిక గోపాల్ గారి వర్ధంతి సందర్భంగా పెరిక గోపాల్ మరియు పెరిక రాజరత్నం విగ్రహాలకు జిల్లా మేయర్ బుర్రి చైతన్య రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం బజార్ వ్యవస్థాపకులు మరియు దళితుల అభివృద్ధి కొరకు కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ ఆమీర్ మాట్లాడుతూ వారు చేసిన సేవలు గుర్తు చేశారు. జిల్లా మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెరిక గోపాల్



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా, పెరిక రాజరత్నం నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా శాసన సభ్యులు గా దళితుల అభివృద్ధి కొరకు బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేసిన మహనీయులు అని కొనియాడారు.
అనంతరం నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెరిక గోపాల్ గారి బాటలోనే వారి కుమారులు పెరిక ఉమా మహేశ్వర్ , పెరిక కరణ్ జయరాజ్ , పెరిక వినాయక రాజ్ కూడా ప్రజా సేవలో ముందు ఉండటం చాలా సంతోషంగా ఉంది అని. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో యస్ ఈ వెంకటేశ్వర్లు , నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ , మాజీ జడ్పిటిసి సభ్యులు వంగూరి లక్ష్మయ్య , మాతంగి సత్యనారాయణ , మునాస వెంకన్న , పెరిక రమేష్ , కత్తుల కోటి , పడిదల నవీన్ కుమార్ , పెరిక హరి ప్రసాద్ , ఒమర్ తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్‌ను అభివృద్ధి చేయరా ఎమ్మెల్యే గారూ?

- వేల కోట్లు తెచ్చామంటున్నారు.. రూ.2 కోట్లతో ఆధునీకరణ చేయలేరా?

-నెల రోజుల్లో పనులు చేపట్టకపోతే ప్రజా ఆందోళన- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్



మహాప్రభ న్యూస్ వనపర్తి జిల్లా ప్రతినిధి
నాలుగైదు జిల్లాలకు రాకపోకలకు కీలకంగా ఉన్న పాత బస్టాండ్ అభివృద్ధికి నోచుకోకపోవడంపై అఖిలపక్ష ఐక్యవేదిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పాత బస్టాండ్‌ను పరిశీలించిన వారు ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు తెచ్చామని చెబుతున్న నాయకులు రూ.2 కోట్లతో పాత బస్టాండ్‌ను ఆధునీకరించలేరా? అని ప్రశ్నించారు. తాగునీరు, మూత్రశాలలు, నిలువ నీడ వంటి కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు దుమ్ము, ధూళిలో, ఎండా వానలో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ అధికారులు ఎవరూ లేక ప్రైవేటు వాహనాలకు పార్కింగ్ సౌకర్యం చేశారు. కనుక రాజకీయాలు, విమర్శలు, ఆరోపణలు పక్కనపెట్టి ప్రజలకు అవసరమైన అభివృద్ధిపై దృష్టి పెట్టండి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి" అని అన్నారు.పాత బస్టాండ్‌ను వెంటనే ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక వేదిక అధ్యక్షులు డా"సతీష్ యాదవ్, డి.ఎస్.పి. జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మహారాజ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, రాజనగరం రామస్వామి, మధు, ఎల్లయ్య, సూర్య ప్రకాష్, గంధం రవి, చందు యాదవ్, ఆంజనేయులు, శివకుమార్, శాంతయ్య, రవి, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో గులాబీ జెండా రెపరెపలు.. ప్రజల్లో కొత్త ఉత్సాహం

-బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



సెప్టెంబర్ 3 మహా ప్రభ చిన్నచింతకుంట

దేవరకద్ర నియోజకవర్గం నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో మండల కేంద్రాన్ని హోరెత్తించారు.జెండా ఆవిష్కరణకు ముందు నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ పొడవునా బీఆర్ఎస్ పార్టీ నినాదాలతో చిన్నచింతకుంటలో రాజకీయ సందడి నెలకొంది. అనంతరం జరిగిన సభలో ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడేది బీఆర్ఎస్ పార్టీనేనని, ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల బలం తమకు కొండంత అండగా నిలుస్తాయని అన్నారు. చిన్నచింతకుంట మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తమ వంతు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. "కార్యకర్తే పార్టీకి వెన్నెముక.. ప్రజలే మా బలం. బీఆర్ఎస్ జెండా ఎక్కడ ఎగిరితే అక్కడ ప్రజల గొంతుక బలంగా వినిపిస్తుంది" అని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణతో చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపించింది.

విశ్వశాంతిలో కృష్ణాష్టమి సందడి



/రాయికల్ సెప్టెంబర్ 03:మహా ప్రభ

పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ప్రధానోపాధ్యాయులు మచ్చగంగాధర్ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీతారాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలి.





-1000 రోజుల కాంగ్రెస్ పాలనపై 2వ రోజు బగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు రైతులు

-కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే గద్దె దిగిపోండి.

-రైతులు గోస పడుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం.

- పెద్దవంగర మండలం సబ్ కెనాల్ నుండి కిష్టు తండా వరకు రైతులతో కలిసి ఎండిపోయిన నా=వ్రా పేజ్ 2 కాలువ వెంబడి పాదయాత్ర కార్యక్రమం నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి.

పెద్దవంగర సెప్టెంబర్ 3 (మహాప్రభ)

ఎస్సారెస్పీ కాలువ ద్వారా చెరువులకు సాగు నీరు అందించాలని, కండ్ల ముందే వందల ఎకరాలు సాగు చేయకుండా పొలాలను రైతులు పక్కన పెట్టిన, అలాగే వరి సాగు వేసిన వారికి సాగు నీరు అందక ఎండిపోతున్న కూడా ఈ ప్రభుత్వానికి సాగు నీరు విడుదల చేసి ఆదుకోవాలనే చిత్త శుద్ధి లేదని మండిపడ్డారు. కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలకు సాగు నీరు అందించాలని పెద్దవంగర మండలం సబ్ కెనాల్ నుండి కిష్టు తండా వరకు రైతులతో కలిసి ఎండిపోయిన నా=వ్రా పేజ్ 2 కాలువ వెంబడి పాద యాత్ర కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

అనంతరం ఆయన మాట్లాడుతూ:

మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేస్తున్నదని మండిపడ్డారు. వర్షాకాలంలో కాలువ వస్తుందనే ఆశతో రైతులు వరి నాట్లు వేశారని ఇప్పుడు నీరు రాకుంటే రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టం వాటిల్లితుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వరి నాట్లు వేసిన రైతుల పంటలు ఎండి పోయే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ప్రభుత్వం నీరు విడుదల చేయొద్దని తెలిపారు అని చెప్తున్నారు. రోజుకో సభ పేరు ప్రజల సొమ్ము గుల్ల చేసుడు తప్ప రైతులకు ఏమి చెయ్యాలో తెలియని వ్యక్తి సిఎం గా ఉండడం సిగ్గుచేటన్నారు. పంట కోసం పెట్టిన పెట్టుబడులు రైతులకు భారంగా మారాయని తెలిపారు. రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, సాగునీరు అందించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు.రైతు బంధు ఎగగొట్టి ఇప్పటికే ఈ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుంది. యూరియా దొరకక, కరెంట్ కష్టాలతో ఇప్పటికే రైతులు ఆగం అతున్నారు.

పంట రుణమాఫీ సరిగ్గా జరగక మోసపోయిన రైతులను మళ్ళీ రైతు భీమా ఎగగొట్టి మళ్ళీ రైతులను మోసం చేసే కుట్ర జరుగుతుంది

పంటలకు నీళ్ళుస్తే పంటలు పండి కెసిఆర్ పేరు వస్తుంది అని పండిన పంటకు బోనస్ ఇయ్యాల్సివస్తుంది అని రైతుల పొట్ట కొట్టె ప్రయత్నం ఈ మోస పూరిత కాంగ్రెస్ చేస్తుంది.

ఇప్పటికై ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను ఆదుకొక పోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లి కుటుంబానికి భారం కాకూడదనే దృఢ సంకల్పంతో బాల్యవివాహాలు తగ్గాలని మేనిఫెస్టో లో పెట్టకున్న కుటుంబ పెద్దగా ఆలోచించి కల్యాణ లక్ష్మి పథకం పెట్టింది కెసిఆర్ గారైతే

ఎన్నికల వేల లక్ష తోపాటు తులం బంగారం అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకం మే నిలిపి వేయాలని కుట్ర పన్నుతుంది.

అందులో భాగంగానే హై కోర్ట్ లో కల్యాణ లక్ష్మి పథకం పై స్టే విధిస్తే 4 వారలైన కనీసం కౌంటర్ కూడాశ్రీ వేయలేని స్థితి లో ఈ ప్రభుత్వం ఉంది కల్యాణ లక్ష్మి పథకం అమలు అయితే కెసిఆర్ గారికే పేరు వస్తుంది మళ్ళీ మహిళలు తులం బంగారం అడుగుతున్నారు అని ఈ పథకంమే లేకుంటే బాగుంటుంది అని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర ఇది.

కెసిఆర్ కిట్టు,కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగిస్తూ తులం బంగారం ఇవ్వకపోతే మహిళలే తన్ని తరుముతారు తస్మాత్ జాగ్రత్త.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పెద్దవంగర మండల నాయకులు, ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ విధ్వంసం పై రైతు సదస్సు

మహాప్రభన్యూస్ వనపర్తి జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వంలో దగాపడ్డ రైతులు మేల్కొనుటకు నేడు వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలూస రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో వనపర్తి పట్టణ మరియు వనపర్తి మండల రైతులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు రైతు సమితి అధ్యక్షులు సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు రైతు కూలీలతో పెద్ద ఎత్తున రైతు నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేశించి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం మాట్లాడుతూ,

ఆనాడు ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ రైతులకు పంట పొలాలకు నీరు ఇవ్వలేదని గోదావరి అప్పర్ కృష్ణ ప్రాజెక్టుల నుండి నీటిని సాధించి తీరుతానని రైతులు నీళ్లు లేక వలసలు వెళుతున్న పరిస్థితుల్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమం చేసి కెసిఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో, అనే నినాదంతో తెలంగాణ సాధించాడు

తెలంగాణ ఏర్పడ్డాక మిషన్ కాకతీయ ద్వారా అన్ని చెరువులు పూ డిక తీసి ఎండాకాలంలో అన్ని చెరువులకు నీళ్లు నింపారు పాలమూరు రంగారెడ్డి కరువేన వట్టెం వంటిప్రాజెక్ట్ ల ద్వారా సస్యశ్యామలం



చేయుటకు ప్రాజెక్టులు నిర్మించారు అలాగే రైతులకు రైతు బీమా ఐదు లక్షల రూపాయలు రైతుబంధు ఎకరాకు 10000 రూపాయలు రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్తు పంటి పథకాలు చేసి రైతులకు మేలు చేశారు కేసీఆర్

కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరా రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు రైతులకు రైతు బీమా రైతు భరోసా 12000 ఎకరాకు 500 బోనస్ రెప్పపాటి కరెంటు పోదన్నారు

రైతులకు వడ్డీ లేని రుణం ఇస్తాం అన్నారు ఇవ్వలేదు సమగ్ర పంట బీమా ఇవ్వలేదు చక్కెర ఫ్యాక్టరీ బంధు పసుపు బోర్డు చేస్తామన్నారు చేయలేదు. పోడు భూములకు అసైన్ భూములకు పట్టాలిస్తామన్నారు ఇవ్వలేదు కౌలు రైతుకు 15000 రైతు కూలీలకు 12000 ఇస్తామన్నారు.

మేము అధికారంలో ఉన్నప్పుడు 127 మంది గిరిజనులకు పట్టాలిచ్చామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చనందుకు ఈరోజు రైతులతో పెద్ద మొత్తంలో రైతు సదస్సులు ఏర్పాటు చేశాము.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మార్క్ ఫైట్ డైరెక్టర్ విజయకుమార్ మున్సిపల్ కౌన్సిలర్ మెకానిక్ శీను మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ బండారు కృష్ణ ప్రేమ్ నాథ్ రెడ్డి బొబ్బిలి ప్రేమ్ కుమార్ నీల స్వామి గులాం ఖాదర్ ఖాన్ ఉంగ్లం తిరుమల్ చిట్యాల రాము సుజాత దేవర్ల నరసింహ వెంకటేష్ సాగర్ పెండెం నాగన్న యాదవ్ గంధం విజయ్ కుమార్ రవి ప్రకాష్ రెడ్డి డేగ మహేశ్వర్ రెడ్డి జోయెబ్ ఎం బాలరాజు యుగంధర్ రెడ్డి హేమంత్ ముదిరాజ్ పానుగంటి రాము చీర్ల శ్రీనివాసులు, చీర్ల విష్ణు బుచ్చ నాయక్ స్టార్ రహీం నందిమల్ల రమేష్ డి దానేలు సిరువాటి శంకర్ పోతులపల్లి రాజు మంద రాము కవిత అస్లాం ఆరిఫ్ ఖాదర్ శివ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, రాజువర్ధన్ రెడ్డి ఇంతియాజ్ గౌర్ల బాలయ్య సత్యం కరుణాకర్ ఎండి ఖాదర్ నందిమల్ల సుబ్బు వెంకటేష్ గౌడ్ కడుకుంట్ల తిరుపతయ్య పడుకుంట్ల బాలకృష్ణ ఉందే దేకోటి శివ సఫాయి కృష్ణయ్య కౌన్సిలర్ రమేష్ గౌడ్ డి జనార్ధన్ తదితరులు పాల్గొని రైతు సదస్సును విజయవంతం చేశారు .

8న మండల స్థాయి ఎస్‌జి ఎఫ్ క్రీడా పోటీలు

పెద్దవంగర మండలంలోని ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంఈవో సూచన

పెద్దవంగర, సెప్టెంబర్ 3 (మహాప్రభ)

: పెద్దవంగర మండల స్థాయి ఎస్‌జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) బుడారు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, కేజీబీవీ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 14, 17 సంవత్సరాల లోపు బాలబాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు తమ ఆధార్ కార్డు, సమగ్ర విద్య వివరాలు మరియు పుట్టిన తేదీని నిర్ధారించే ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలను మండల స్థాయి పీఈటీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఈవో వెల్లడించారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com